# మూడవ కమ్యూనిస్టుపార్టీ

## -మన భూభాగాన్ని చైనానుంచి మనం తిరిగి పొందడానికి మీరు సిద్ధమేనా? -పాకిస్థాన్‌తో తగినట్లుగా వ్యవహరించడానికి మీపార్టీ తయారేనా?

మూడవ కమ్యూనిస్టుపార్టీకి నాగ్గార్‌బారీపార్టీ అని నామకరణం చేద్దామా? ఇక ముచ్చటగా యీ మూడవ పార్టీని ఒక ప్రశ్న అడుగుదాం. మీనామధేయం ఎట్టిదైనాకానీయండి, మీ గురుపీఠం ఎక్కడనైనా వుండనీయండి, మీ అవరాలు ఎటువంటివైనా కానీయండి, మన భూభాగాన్ని చైనావద్దనుండి మనం తిరిగి పొందడానికి- మన పొరుగునవున్న కుతంత్రాలతో కాలుదువ్వుతూ మన క్షేమకుమారుగా ద్వేషాన్ని, మన శాంతి వచనాలకు బదులుగా యుద్ధోన్మాదాన్ని అందించే పాకిస్తాన్‌తో అందుకు తగినట్లుగా వ్యవహరించడానికి మీపార్టీ సిద్ధమేనా? ఈ పరీక్షలో నెగ్గేపార్టీలు చివరకు నిలిచి వుంటవి. మిగిలినవి తుడుచుకుపోతవి.

మావో మహిమ, రెండు కమ్యూనిస్టు పార్టీ వైఫల్యం - ఈ చర్చలు యీ పార్టీ ద్వారా మనకు ప్రస్తుతం. ఆ నమ్మిన వ్యాప్తావనకు వ్యవసాయ విప్లవవాదులు వేరే



మూడవ కమ్యూనిస్టుపార్టీ
స్థాపనా కృషికుడు
శ్రీ తరిమెల నాగిరెడ్డి

వున్నవి. మానవకోటి విమోచనంకొరకై కావలసిన సర్వతోముఖ క్షేమదృష్ట్యా ఈ రెండూ విఫలమైనవి. రష్యా కమ్యూనిస్టుపార్టీలో నుంచి వ్యవసాయ విప్లవం అనేశబ్దమే ఎగిరిపోయింది. చైనా పుస్తకాలలో ఆ శబ్దం అప్పుడప్పుడు వినిపిస్తుంది; రష్యాకనుకూలంగా మునుపు జరిగిన గడబిడలవలెనే చైనాకనుకూలంగా అనేక రాజ్యాలలో గడబిడలు జరిగినవి, జరుగనున్నవి. ఇందువలన మన రాజకీయాలలో వ్యామోహస్థానం రాదు. అల్లరిని అణిచేపేరిట వ్యతిరేకశక్తి మరింత బలపడుతుంది. తెలంగాణాపోరు ఏమైనది?

ఇక ఆ మూడుపార్టీలలో (కమ్యూనిస్టు మార్క్సిస్టు, నాగ్గార్‌బారీ) ఏది మెరుగు అనే అంశంలోకి మనం లోతుగా పోనక్కరలేదు. అనవసరంతో ఆరంభమయ్యేపార్టీలలో యుద్ధ దీక్షం తప్పదు ఎదటివారినైనా కొట్టి, తిట్టవలె, లేదా, తిట్టికొట్టవలె- ఎదటివారెవరూ యిక లేనప్పుడు తమలో తామైనా ఒకర్నొకరు అడిపోసుకోవలెను.

తిరిగేవాలు, తిష్టేనోరూ వూరుకోవు!

కమ్యూనిస్టులు కాపిటలిస్టులతో సహజీవనం చేస్తారుగాని తమలో తాము చేయరు, చేయరాదు! అది వారి సిద్ధాంతం.

మనదేశంలో మార్క్సిస్టులు మావో చిత్రాలతో ఊరేగించినప్పటినుండీ చైనా ప్రసక్తి ఎక్కువైనది. అసలు ఇట్టి ప్రసక్తితో ఏమీ పనిలేకుండా చైనా ఆసియాలో ఐపావుకంటె మిన్నగా వెలిసేది. కాని కథ అడ్డం తిరిగినందువలన కార్యంచెడింది.

ఢిల్లీలో ఎనిమిదేండ్లక్రితం ప్రపంచ వ్యవసాయప్రదర్శనం జరిగినప్పుడు చైనా సందేశం స్ఫుటంగా వ్యక్తమైనది. ఆసియా సీమలలో ఆదర్శనంతమైన పంచాయతీ రాజ్యసంస్థలు-పరిపాలక, వ్యావసాయక, పారిశ్రామిక శక్తులతో వర్ధిల్లేసంస్థలు-నిర్మాణం కావడానికి చైనా మార్గ

—తరువ 10 వ పేజీలో

## లోకవృత్తం
లోకసంచారి

## అమెరికా రష్యాలు పూనుకున్న తర్వాత పశ్చిమాసియాలో శాంతికి కొదువా?

పశ్చిమాసియాలో ఇక శాంతి నెలకొనవచ్చును. ఇజ్రాయిల్ నాశనానికై ఉద్యమిస్తున్నాము-అని అరబ్బులు అన్నది అపరాధం! ఇజ్రాయిల్‌తో సహజీవనం చేస్తామనికూడా అరబ్బీనాయకులంటున్నారు! ఇక, నేరుగా అరబ్బీ ప్రతినిధులు ఇజ్రాయిల్ ప్రతినిధులు కలిసి ముచ్చటించుకోవడమే మిగిలింది!

వెంటనే అంతపని చేయించడం మంచిది కాదనే ఉద్దేశ్యంతో బ్రిటన్‌ద్వారా అమెరికా రష్యాలు రాజీకై కృషిచేసినవి. మధ్యవర్తికి తోడ్పడినవి. ప్రపంచసంస్థ సైనికదళాలు పునః ఈజిప్టు-ఇజ్రాయిల్ సరిహద్దులలో అరబ్బుల ఆహ్వానంపై కాపలా కాస్తూవుంటవి. నమ్మి-నమ్మకపో, ఇది నిజం.

ఇటీవల అమెరికా ముఖ్యులు రహస్యంగా నాజర్‌తో ఆయన ప్రతినిధులతో చర్చలు జరిపినారని విన్నాం. అట్లైనప్పుడ యుగొస్లావియా యత్నం నిర్వీరామంగా జరిగింది. ఇన్నాళ్లగలిగినన్ని ఆ యుద్ధాలు రష్యా అరబ్బులకిచ్చి 'మీరుబలంగా వున్నారుగనుక బెదిరింపులుమాని, శాంతి

—తరువ 8 వ పేజీలో


సుఫల

ఎటువంటి పంటకైనా ఎటువంటి భూమికైనా

↓

సుఫల

20 : 20

(ట్రాంబేవారి సరిక్రొత్త మిశ్రమ ఎరువు)

సుఫలలో ఏమున్నది?

నత్రజని 20 శాతము - ఇందులో

- 48 శాతము నైట్రేట్ రూపంలో ఉండి వెంటనే మొక్కలు నవకంగా పెరగటానికి తోడ్పడుతుంది.
- 52 శాతము అమోనియా రూపంలో పెరిగే పంటకు సహాయపడి వృద్ధిచేస్తుంది.

ఫాస్ఫేటు 20 శాతము

- నూటికి నూరుపాళ్ళు సంపూర్ణంగా వినియోగం అవుతుంది. అందులో 30 శాతం వెంటనే నీటిలో కరిగి మొక్కలు వెంటనే పీల్చుకునే రూపంలో వుంటుంది.

ఇతర పోషక పదార్థములు –

- మెగ్నీషియం – మెగ్నీషియం ఆక్సైడ్‌గాను దాదాపు 1.75 శాతము.
- గంధకం – సల్ఫర్ ట్రైఆక్సైడ్‌గా 1 శాతము.
- కాల్షియం – కాల్షియం ఆక్సైడ్‌గా 14 శాతము.

★ ఆంధ్రరాష్ట్రంలో ప్రతిచోటా అనుమతి పొందిన మా స్థానిక డీలర్లవద్ద సమృద్ధిగా లభిస్తుంది ★

★ ఉచిత భూసార పరీక్షకు, వ్యవసాయ విషయాల సలహాలకు క్రింది చిరునామాకు వ్రాయండి ★

ప్రాంతీయ ఆఫీసు:-

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ట్రాంబే యూనిట్,

5-10-173, ఫతేమైదాన్‌రోడ్డు, హైదరాబాద్ - ఫోన్ - 37616.


వారం వారం

దేశ చిత్రాలు

